ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం | 07 జులై, 2024 | పేజీలు : 07

## నీటి సంపులో పడి రైతు మృతి

### ఆర్థిక సాయం అందజేసిన రజక సంఘం

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** ప్రమాద వశాత్తు వ్యవసాయ పోలం వద్ద నీటి సంపులో పడి ఓ యువ రైతు మృతి చెందిన సంఘటన జగదేవ్‌పూర్ మండలం పరిధిలోని బస్వాపూర్‌లో చోటు చేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన బస్వరాజు యాదగిరి(50) అనే రైతు తన వ్యవసాయ బావి వద్ద ఉన్న సంపులోకి దిగి కరెంటు మోటారును సరి చేస్తుండగా ప్రమాద వశాత్తు కాలు జారి సంపులో పడిపోయినట్లు పేర్కొన్నారు. దింతో తీవ్రగాయాలై నీటిలో మునిగిపోయాడు. ఇది గమనించిన అతని భార్య పరిసర ప్రాంతంలోని రైతుల సహాయంతో సంపు నుండి బయటకు తీసి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా యాదగిరి మృతి చెందాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకోని శవ పంచనామా నిర్వహించి పోస్టు మార్టం కోసం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా మృతునికి భార్యతో పాటు కుమారుడు, కూతురు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న మండల రజక సంఘం అధ్యక్షులు రాచమల్ల ఏల్లేష్ ఆధ్వర్యంలో సంఘం సభ్యులు శనివారం గ్రామంలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేలు ఆర్థిక సాయం అందజేశారు.

# పట్టాలు లేకున్నా డబుల్ బెడ్రూంల కబ్జా

### పాత ఇంటి నెంబర్ల చేరిపివేత కొత్తగా కబ్జాల దందా

### నాయకుల ప్రోత్సాహం.. అసాంఘిక శక్తుల అరాచకం

### అర్హుల ఆర్తనాదాలు పట్టించుకోని అధికారులు



మెడి మధుసూదన్ రావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మెదక్



శ్రీనివాస్ మెదక్ ఎంఆర్వో

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:** గూడు లేని నిరుపేదలకు గత ప్రభుత్వం గూడు కల్పించాలని ఉద్దేశంతో అర్హులైన పేదలను గుర్తించి డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ చేసింది. మెదక్ జిల్లా కేంద్రంలోని పిల్లి కోటల్ సమీపంలో గత ప్రభుత్వం 1000 డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణం చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అర్హులైన నిరుపేదలకు మొదటి విడుతలో 500 డబుల్ బెడ్రూంలను పంపిణీ చేసి పట్టాలు అందించారు. రెండవ విడుతలో పంపిణీ చేసేందుకు మిగితా 500 డబుల్ బెడ్రూంలు నిర్మాణ దశలో ఉన్నాయి. కాగా పనులు మొత్తం పూర్తయి ఖాళీగా ఉన్న ఇండ్లపై పట్టణానికి చెందిన కొంతమంది కబ్జాదారుల కన్ను పడింది. స్థానిక ప్రజాప్రతినిధుల అండదండలతో అక్రమంగా ప్రవేశించి ఇండ్లను కబ్జా చేస్తున్నారు. పట్టాలు లేకున్నా స్థానిక నాయకుల పోద్బలంతో అక్రమార్కులు డబుల్ బెడ్రూంలను కబ్జా చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం కేటాయించిన ఇండ్లలో కుటుంబ పరిస్థితులు బాగోలేక, అనివార్య కారణాల వల్ల కొంతమంది లబ్ధిదారులు లేకపోవడంతో పాత ఇంటి నెంబర్లను చేరిపివేసి కబ్జాదారులు కొత్తగా కబ్జాలు చేసి దౌర్జన్యానికి పాల్పడుతున్నారు. పట్టాలు లేకున్నా ఇల్లు ఖాళీగా కనిపిస్తే చాలు దౌర్జన్యంగా కబ్జా చేసి కాపురాలు ఉంటున్నారు. దీంతో డబుల్ బెడ్రూంలలో కబ్జాల దందా జోరుగా సాగుతోంది. అర్హులైన లబ్ధిదారుల ఆర్తనాదాలను పంచాయతీ రాజ్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారు.

**నాయకుల ప్రోత్సాహం..అసాంఘిక శక్తుల అరాచకం**

రెండవ విడత డబుల్ బెడ్రూంలను పంపిణీ చేయకముందే కొంతమంది స్థానిక కౌన్సిలర్లు,నాయకులు వారి పరపతి కోసం డబుల్ బెడ్రూం ఇండ్ల కబ్జాకు అర్హులు కాని వారికి ప్రోత్సాహం అందిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వం అర్హులను గుర్తించక ముందే డబుల్ బెడ్రూం ఇండ్లను కబ్జా చేసుకోమని ఇతరులకు చెప్తూ రాజకీయ నాయకులు వత్తాసు పలుకుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. కబ్జాదారులకు నాయకులు ప్రోత్సాహం అందించడం వల్లన ఇండ్లలో అసాంఘిక శక్తుల అరాచకం ఎక్కువైందని స్థానికంగా నివాసం ఉండే ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రాత్రి పగలు తేడాలేకుండా ఖాళీగా ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్లకు ఎప్పుడు ఎవ్వరూ వస్తున్నారో అర్థం కావడం లేదని వాపోతున్నారు. ఇదేంటని ప్రశ్నించిన వారిపై మాకు నాయకులు, కౌన్సిలర్ల అండదండలు ఉన్నాంయటూ జులుం ప్రదర్శిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు అక్కడి ప్రజలు చెప్తున్నారు.

**అర్హుల ఆర్తనాదాలు పట్టించుకోని అధికారులు**

నిరుపేదలకు ప్రభుంత్వ అందించే డబుల్ బెడ్రూం ఇండ్లు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారి, ఇండ్లు కబ్జా అవుతున్న సంబంధిత పంచాయతీ రాజ్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పట్టించుకున్న పాపానపోలేదని అర్హులు ఆర్తనాదాలు పెడుతున్నారు. అధికారులు డబల్ బెడ్రూంలలో ఉన్న సమస్యలు పరిష్కరించకున్నా పర్వాలేదు కానీ, లబ్ధిదారులకు కేటాయింపులు జరగకుండానే ఇండ్లు అన్యాయంగా కబ్జా చేస్తున్నా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు.పట్టాలు లేకున్నా డబుల్ బెడ్రూంలను కబ్జా చేస్తున్నా వారిపై, డబుల్ బెడ్రూంలలో కబ్జాల దందాను ప్రోత్సహిస్తున్న నాయకులపై మెదక్ ఎమ్మెల్యే, మెదక్ జిల్లా కలెక్టర్ వారిపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని, డబుల్ బెడ్రూం ఇండ్లను కబ్జాదారుల నుంచి కాపాడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

**ఇండ్లు కబ్జా చేసే వారిపై చర్యలు తీసుకోవాలి**
**మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్ రావు**

డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మాణం పూర్తి కాకుండా కబ్జా చేస్తున్న వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి స్థానిక మెదక్ తహసిల్దార్ దృష్టికి

తరువాయి 7లో

## మహబూబ్ బాద్ జిల్లా ఎస్పి రామ్నాథ్ కేకన్‌కి సన్మానం



**ప్రజాపక్షం/గణపురం:**మహబూబ్ బాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ను శనివారం గణపురం మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాలతో సన్మానించారు. సన్మానించిన వారిలో గుర్రం తిరుపతి గౌడ్, యమ సుధీర్,హేమంత్ గౌడ, కొయ్యల రాహుల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గుట్కా పాకేట్ల పట్టివేత

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:** సిద్దిపేట పట్టణంలోని హోల్ సెల్ కిరాణం షాపులో ప్రభుత్వం నిషేధిత గుట్కా పాకేట్లను అక్రమంగా విక్రయిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు శనివారం సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు,టూ టౌన్ పోలీసులు దాడీ చేసి రూ.1,46,130 విలువ చేసే గుట్కా పాకెట్లను పట్టుకుని కేసు నమోదు చేశారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమాలకు పాల్పడితే వారిపై చట్టపరమైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో, పట్టణాల్లో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెం.871 2 667445, 8712667446, 8712667 447లకు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యాంగా ఉంచుతామని తెలిపారు. వారిపై చట్టపరమైనా కఠిన చర్యలుతీసుకుంటామని హెచ్చరించారు

## వజ్రోత్సవ వన మహోత్సవం

### మొక్కలు నాటిన జిల్లా ఎస్పి సుదీర్ రాంనాద్ కేకెన్



**ప్రజాపక్షం/ మహబూబాబాద్ ప్రతినిధి:** వజ్రోత్సవ వన మహోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుదీర్ రాంనాద్ కేకెన్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవ లక్షాలను వందశాతం సాదించేలా పోలిస్ శాఖా సిద్దంగా ఉందన్నారు. మహబూబాబాద్ జిల్లాలోని అన్ని పోలిస్ స్టేషన్ల పరిదిలో మొక్కలు నాటే ప్రదేశాలను గుర్తించి మొక్కలు నాటాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున విరివిగా మొక్కలు నాటాలన్నారు. ( పతీ ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. జిల్లాలోని అన్ని స్టేషన్లలో కలిపి పోలీస్ శాఖ తరుపున లక్ష మొక్కలు నాటే టార్గెట్ పెట్టుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, డీఎస్పీ తిరుపతి రావు, సైబర్ క్రైం డీఎస్పీ శ్రీనివాస్, టౌన్ సీఐ దేవేందర్, రూరల్ సీఐ శరవయ్య, ఐటి సేల్ ఇన్స్పెక్టర్ నరేందర్, ఆర్ఐలు భాస్కర్, సాంభసివరావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బోరుబావిలో శవం లభ్యం



**ప్రజాపక్షం/నిజాంపేట్:** మతిస్తిమితం లేని వ్యక్తి గత నాలుగు రోజుల క్రితం ఇంటి నుంచి బయటకు వచ్చి నిజాంపేట మండల పరిదిలోని నస్కల్ గ్రామ శివారులోని పంట పోలంలోని కూడ్పిన బోర్ బావిలో పడి వ్యక్తి మృతి చెందాడు. వివరాలలోకి వెళ్ళితే, రామాయంపేట మండలంలోని రాయిలాపూర్ గ్రామానికి చెందిన కొంతల స్వామి స్వామి(43) గత కోన్ని రోజులగా మతిస్థిమితం లేకపోవడంతో కుటుంబ సభ్యులు అతనిని సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించారు. ఈ క్రమంలోగత మంగళవారం నాడు అతని ఆసుపత్రి నుంచి తప్పించుకొని పోతారెడ్డిపేట గ్రామంలోని తన చెల్లెలు వద్ద చేరుకున్నాడు. అనంతరం బుదవారం నాడు రాత్రి సమయంలో ఇంట్లో ఎవ్వరికి చెప్పకుండా వెళ్ళిపోయ్యాడు. దీంతో కుటుంబ అతని కోసం చుట్టుపక్కల గ్రామాలలో వెతుకుతూ గాలిస్తున్నారు. శనివారం నాడు భూంపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్ళగా అప్పటికే నిజాంపేట మండల పరిదిలోని నస్కల్ గ్రామ శివారులో కూలి ఉన్న బోర్ బావిలో పడిన శవాన్ని చూసి స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. నిజాంపేట పోలీస్‌లు శవాన్ని పరిశీలించి భూంపల్లి పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించారు. దీంతో మృతుని కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకొని శివాని గుర్తించి బోరున విలఫించారు. సంఘటన స్థలాన్ని రామాయంపేట సిఐ వెంకటరాజాగౌడ్ పరిశీలించారు. అనంతరం జెసిబి సహాయంతో శివాని బయటకి తీశారు. మృతునికి బార్య వెంకటలక్ష్మి, కూతురు వర్ష 16 సంవత్సరాలు ఉన్నారు. ఈ మేరకు మృతుని బార్య వెంకటలక్ష్మి ఫిర్యాదు మేరకు నిజాంపేట పోలీసులు కేసు ధర్యాప్తు చేస్తున్నారు. మృతదేహన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ ధిక్కార స్వరం మాజీ మంత్రి ప్రణయ్‌భాస్కర్

## మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** తెలంగాణ ధిక్కార స్వరం మాజీ మంత్రి ప్రణయ్‌భాస్కర్ అని, ఆయన ఆశయ సాధనలో ముందుకు సాగుతామని మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ప్రణయ్‌భాస్కర్ జయంతి, వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నగరంలోని పలు చోట్ల అన్నదానం, రక్తదాన శిబిరం, పండ్ల పంపణీ కార్యక్రమాలు నిర్వహించగా వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకవైపు ప్రజా, కార్మిక నేతగా అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా బంధువుగా పేరొందిన ప్రణయన్న మరోవైపు ఆంధ్ర రాష్ట్రంలో తెలంగాణ నుంచి ప్రాతినిత్యం వహిస్తున్న మంత్రిగా తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయం పట్ల ఆనాడు అసెంబ్లీ వేదికగా జై తెలంగాణ అని గురించి తన పదవి త్యాగానికి సిద్ధపడి మలిదశ ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచిన మహానేత ప్రణయ్ భాస్కర్ అన్నారు. హన్మకొండ పద్మాక్షమ్మ గుట్ట, ఫాతిమ నగరలోని హౌజ్ ఆఫ్ జాయ్, వడ్డెపల్లిలోని ప్రణయ్ మార్గ్,రెడ్ క్రాస్ వద్ద జరిగిన కార్యక్రమాలలో వినయ్ భాస్కర్ పల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో కుడ మజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, నాయకులు టి. జనార్ధన్ గౌడ్,నయీమోద్దీన్, పులి రజినీ కాంత్, బాబురావు, సారంగపాణి, సోమ కిరణ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రేటర్ వరంగల్ పరిధి 60వ డివిజన్ కార్పోరేటర్,ప్రణయ్ భాస్కర్ కుమారుడు దాస్యం అభినవ్ భాస్కర్ ఆధ్వర్యంలో వడ్డెపల్లి, రెడ్‌క్రాస్ ప్రాంతాలలో జరిగిన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో ప్రణయ్ భాస్కర్ సతీమణి సబిత భాస్కర్, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొని తమ నివాసంలో ప్రణయ్ భాస్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సుబేదారి ప్రణయ్ మార్గ్‌లో వడ్డెరపల్లి గ్రామపెద్దలు, ప్రజలు, యువతతో కలిసి నివాళులర్పించారురెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న బ్లడ్ క్యాంపును సందర్శించి రక్తదాతలను అభినందించి సర్టిఫికెట్లు అందించారు. ప్రణయ్ భాస్కర్ ప్రస్థానంపై యువ రచయిత, బీఆర్ఎస్వీ నేత పిన్నింటి విజయ్‌కుమార్ రాసిన జన హృదయ నేత ప్రణయ భాస్కరుడు అనే శీర్షికన రాసిన వ్యాసాన్ని ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. చౌరస్తాలో అన్నదానం, మార్కెట్‌లో అల్పాహారం కార్యక్రమంలో అభినవ్ పాల్గొని ప్రజలకు వడ్డించారు.

## ఉపాధ్యాయుల బదిలీలు సహజమైనవి



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి:** ఉపాధ్యాయుల జీవితంలో బదిలీలు సహజమని, పదోన్నతులు అదృష్టమని జిల్లా కేంద్రంలోని ములుగు బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్యాతం రాజేందర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ములుగు బా లుర ఉన్నత పాఠశాలలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప దోన్నతులు, బదిలీలు కార్యక్రమంలో భాగంగా పాఠశాల నుండి ప దోన్నతిపై బదిలీ పొందిన తెలుగు, హిందీ ఉపాధ్యాయురాలు బదిలీపై పాఠశాలకు విచ్చేసిన హిందీ ఉపాధ్యాయులు జాఫర్ అలీ క్రీడోపాధ్యాయుడు ఫిజికల్ డైరెక్టర్ మదన్మోహన్ తెలుగు ఉపాధ్యాయులు హమీద్‌కు స్వాగత కార్యక్రమం నిర్వహించగా ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మా ట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగులు తమ జీవితంలో బదిలీలు పొందడం సహజం, పదోన్నతులు పొందడం అదృష్టం అని తెలిపారు. ఉపాధ్యాయ బృందం పిట్టల మల్లయ్య, బానోత్ దేవ్‌సింగ్, శిరుప సతీష్‌కుమార్, తోట చంద్రమౌళి, మహమ్మద్ హమీద్, జాఫర్ అలీ, మదన్మోహన్, గుండేటి మమత, వసంత, శారద, రజిత పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్ షిప్స్‌ను తక్షణమే విడుదల చేయాలి



**ప్రజాపక్షం / నర్సంపేట:** పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రియాంబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని పిడిఎస్‌యూ వరంగల్ జిల్లా నాయకులు కొమ్ముక రవి డిమాండ్ చేశారు. నర్సంపేట ఆర్‌డివో కార్యాలయంలో వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యను పూర్తిగా పేదవారికి దూరం చేసే ఉద్దేశ్యంతో మూడు సంవత్సరాలు ఫీజు రియాంబర్స్‌మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుందన్నారు. ఇప్పటికైనా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే పెండింగ్‌లో ఉన్న రూ. 6700 కోట్ల ఫీజు రియాంబర్స్‌మెంట్‌ను విడుదల చేసి విద్యార్థులు పై చదువులు చదువుకునే అవకాశాన్నికల్పించాలన్నారు. నాయకులు మహేష్, ముషరఫ్, శివసాయి, కృష్ణ పాల్గొన్నారు.

## విద్యార్థులకు డిక్షినరీలు పంపిణీ




**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** మండలంలోని కూనూరు గ్రామానికి చెందిన సూతరి రసమ్య సతీష్ దంపతుల పుత్రిక రితిక మొదటి పుట్టినరోజు సందర్భంగా పల్లె రాజిరెడ్డి విజ్ఞప్తి మేరకు మండలంలోని కూనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6, 7వ తరగతి చదువుతున్న విద్యార్థులకు డిక్షినరీలను పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రసమ్య సతీష్ దంపతులను అభినందించి మాట్లాడుతూ ఈ విధంగా గ్రామస్థులు, సహాయ, సహకారాలు అందించేవారు ముందు వరుసలో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సూతరి రసమ్య, రమేష్ కుటుంబం, పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయ బృందం, పల్లె రాజిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్య నేర్చుకోవాలి




**ప్రజాపక్షం/ కమలాపూర్:** చదువు ఒకటే కాకుండా క్రమశిక్షణతో కూడినటువంటి విద్యను నేర్చుకున్న విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతులుగా ఎదుగుతారని అసిస్టెంట్ బిసి సంక్షేమ అధికారి లక్ష్మణ్ సూచించారు. కమలాపూర్ మండల కేంద్రంలోని బిసి సంక్షేమ హాస్టల్‌లో అసిస్టెంట్ బిసి సంక్షేమ అభివృద్ధి అధికారి లక్ష్మణ్, హాస్టల్ వార్డెన్ శంకరయ్య తో కలిసి విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. అతను సాధారణ పాఠశాల హజరు, క్రమశిక్షణ, హాస్టల్ జీవితం, చదువుల సరైన నిర్వహణ యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ... పాఠశాలకు సక్రమంగా హజరుకావాలని , క్రమశిక్షణను కాపాడుకోవాలని సూచించారు. హాస్టల్ జీవితం, చదువులు ఎలా నిర్వహించాలో కూడా అతను మార్గ దర్శకత్వం అందించాడు. విద్యార్థులకు మెనూ ప్రకారం అందించాలని విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థుల ఆహారం, హాస్టల్ పరిసరాలను పరిశీలించి అవసరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాజమౌళి, రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రామప్పలో పర్యాటకుల సందడి




**ప్రజాపక్షం/వెంకటాపూర్:** మండలంలోని పాలంపేట గ్రామంలోని ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప దేవాలయంను శనివారం సెలవు కావడంతో భారీగా పర్యాటకులు, విద్యార్థులు సందర్శించారు. ఆలయ అర్చకులు హరిష్ శర్మ, ఉమాశంకర్‌లు వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. రామప్ప దేవాలయం ప్రాముఖ్యతను టూరిజం గైడ్ విజయ్‌కుమార్ ద్వారా తెలుసుకొని మాట్లాడుతూ రామప్ప శిల్పకళ అద్భుతమని కొనియాడారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు.

## ఘనంగా ప్రపంచ జునోసిస్ దినోత్సవం




**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని హన్మకొండ జిల్లా వడ్డెపల్లి ప్రాథమిక పశు వైద్య కేంద్రంలో స్థానిక వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శిబిరంలో ప్రాణాంతకమైన రాబీస్ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని స్థానిక కార్పోరేటర్ అభినవ్ భాస్కర్, జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ వెంకట నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటనారాయణ మాట్లాడుతూ.. మనుషుల నుంచి జంతువులకు, జంతువుల నుంచి పనుషులకు వ్యాపించే వ్యాధులను జూనోటిక్ వ్యాధులు అంటారని, ప్రముఖ శాస్త్రవేత్త లూయిస్ పాశ్చర్ కుక్క కాటు వల్ల సంభవించే రాబీస్ వ్యాధికి టీకాను జులై 6 1885లో కనుగొన్నారు. మానవుని అవసరాల కోసం, ఆనందం కోసం, ఆహారం కోసం వివిధ రకాల జంతువుల పై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. కావున జంతువుల నుంచి మనుషులకు, మనుషుల నుంచి జంతువులకు వ్యాధులు సంక్రదించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి సహాయ సంచాలకుడు డాక్టర్ శ్రీనివాస్, జంతువుల రోగ నిర్ధారణ ప్రయోగశాల సహాయ సంచాలకురాలు నాగమణి, వడ్డెపల్లి సిబ్బంది రాకేష్, కొమురయ్య, యాదలక్ష్మి , ఆకేష్, వంశీలు పాల్గొని 137 కుక్కలకు టీకాలు చేశారు.

## మెడ్‌ప్లస్‌లో హెల్త్ క్యాంప్



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్‌లోని కాశీబుగ్గ సాగర్ హోటల్ వద్ద ఉన్న మెడ్ ప్లస్ స్టోర్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడ్‌ప్లస్ నిర్వాహకులు మాట్లాడుతూ.. తమ షాపు ద్వారా నగర వాసులకు శనివారం ఉచితంగా బ్లడ్ గ్లూకోస్ పరీక్ష, బీపీ చెకప్, బీఎంఐబీఎంఆర్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. మెడ్‌ప్లస్ బ్రాండ్ మందులపై 50 నుంచి 82 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సంస్థ రూ. 4500 కోట్ల టర్నోవర్‌తో దేశ వ్యాప్తంగా 4000 స్టోర్లు కలిగి నాణ్యతా ప్రమాణాలతో తయారుచేసిన మందులను 50 నుంచి 80 శాతం డిస్కౌంట్‌తో వినియోగదారులకు అందచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మినీ స్టేడియం పనులను వెంటనే పూర్తి చేయాలి




**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన మినీ స్టేడియం పనులను వెంటనే పూర్తి చేయాలని సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని స్థానిక మినీ స్టేడియం అసంపూర్తి పనులను సిపిఎం బృందంతో కలిసి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం మినీ స్టేడియం నిర్మాణానికి 1 కోటి 50 లక్షల రూపాయాలను మంజూరు చేసి పనులను ప్రారంభించి రెండు సంవత్సరాలు గడుస్తున్నా సంబందిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నేటికి పూర్తి కాకపోవడం శోచనీయమని అన్నారు.ప్రస్తుతం నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోని మినీ స్టేడియం పనులను పూర్తయ్యేల చర్యలు తీసుకొని క్రీడాకారులకు అందుబాటులోకి తేవాలని సిపిఎం పక్షాన డిమాండ్ చేశారు. నాయకులు బొమ్మిడి సాయి కృష్ణ,సంఘ ఎల్ల య్య, రసూల్,అరవింద్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన గోవిందారం యాదయ్య గత రెండు నెలలుగా అనారోగ్యంతో భాదపడుతుండగా విషయం తెలుసుకున్న భవన నిర్మాణ రాష్ట్ర అధ్యక్షులు టీసీసీ డెలిగెట్ కాంగ్రెస్ ద ర్పల్లి చంద్రం శనివారం భాధితుడి కుటుంబాన్ని పరామర్శించి తనవంతు ఆర్థిక సహయంగా 5 వేల రూపాయల నగదును అందజేశారు.

# డివిజన్‌లో గుడుంబా స్థావరాలపై దాడులు

ప్రజాపక్షం / నర్సంపేట: నర్సంపేట డివిజన్‌లోని దుగ్గొండి మండలం నారాయణతండా, నర్సంపేట మండలంలోని చంద్రయ్యపల్లి, పర్శనాయక్‌తండా, నర్సంపేట పట్టణం, నెక్కొండ మండలంలోని చెరువు ముందరి తండా, చిన్న కొర్పోలు , నెక్కొండ గ్రామాల్లో నర్సంపేట ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్, ఎన్ఫోర్స్‌మెంట్ ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై విస్తృత తనిఖీ చేపట్టారు. ఈదాడుల్లో 20లీటర్ల గుడుంబా, 3000 కేజీల చక్కర, 10 కేజిల పటిక, 12 కేజీల డ్రై ఈస్ట్, ఒక ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకొని 1600 లీటర్ల చక్కర పానకాన్ని ధ్వంసం చేసినట్లు నర్సంపేట ఎక్సైజ్ సిఐ నరేష్ రెడ్డి తెలిపారు. ఈదాడుల్లో 8మందిపై కేసు నమోదు



చేసి ఆరుగురిని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో స్టేట్ టాస్క్‌ఫోర్స్ సిఐ భిక్షరెడ్డి, ఎన్ఫోర్స్‌మెంట్ సిఐ నాగయ్య, టాస్క్‌ఫోర్స్ సిఐ రమేష్ చందర్, ఎస్సై శార్వాణి, రజిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవు

ప్రజాపక్షం/ఏటూరు నాగారం: అక్రమంగా గోవులను తరలిస్తున్న డీసీఎం వాహనాన్ని ఏటూరునాగారం ఎస్ ఐ తాజొద్దీన్ అధ్వర్యంలో పట్టుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల నుండి హైదరాబాద్ కు తరలిస్తున్న TS25T7438 నంబరు గల వాహనాన్ని ఏటూరు నాగారం మండల కేంద్రంలోని ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం ఎస్సై తాజుద్దీన్, వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో వాహనంలో సుమారు 23 అవులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై మాట్లాడుతూ, నిత్యం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం నుండి రాజధానికి అర్ధరాత్రి అక్రమంగా పదుల సంఖ్యలో గో రవాణా వాహనాలు తిరుగుతున్న నేపథ్యంలో నిఘా పెట్టిన పోలీసులు చక చక్యంగా డీసీఎం పట్టుకొని డ్రైవర్ సయ్యద్ ఇర్ఫాన్. తండ్రి అబ్దుల్ రజాక్. వెంకటాపూర్ మండలం.లింగాపురం గ్రా మానికి చెందిన వ్యక్తి. క్లీనర్, మారపాక రాజు, తండ్రి చంద్రమౌళి, జంగాలపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి లను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. అక్రమ గో రవాణను చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏటూరునాగారం ఎస్ఐ తాజుద్దీన్ హెచ్చరించారు.సివిల్‌సిఆర్పిపోలీసులుతదితరులుపాల్గొన్నారు.

## అనాథ బాలుడికి ఆర్థిక సాయం



ఔదార్యం చాటుకున్న మాజీ ఉప సర్పంచ్,నాయకులు ప్రవీణ్ కుమార్

ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి : తల్లిదండ్రులు లేని అనాథ బాలునికి చదువుకయ్యే మొత్తం ఖర్చుల బాధ్యత తీసుకుని ఆర్థిక సహాయం అందించి ఒక సంవత్సరం గార్డియన్ గా బాధ్యతలు తీసుకునేందుకు ఓ అపన్నహస్తం ముందుకు వచ్చింది .మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం ముద్దుల్ వాయి గ్రామానికి చెందిన గంగాపురం జశ్వంత్ తల్లి దండ్రులు లేని అనాథ బాలునికి అదే గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్, నాయకులు ప్రవీణ్ కుమార్ జశ్వంత్ చదువు నిమిత్తం ఆర్థిక సహాయం అందించి ఔదార్యం చాటుకున్నారు. గంగాపురం జశ్వంత్ ను మెదక్ వెస్లీ స్కూల్ ప్రిన్సిపల్‌తో మాట్లాడి స్కూల్ అండ్ హాస్టల్ 6 వ తరగతి లో అడ్మిషన్ చేసి, ఒక సంవత్సరం వరకు గార్డియన్ గా బాధ్యత తీసుకున్నారు. స్కూల్ ఫీజు, కావలసిన బట్టలు, షూస్ మొదలగు వస్తువులు ఇప్పించారు. ఈ సంవత్సరం మొత్తం కావలసిన సదుపాయాలు చేకూర్చుతానని, అండగా ఉంటామని ప్రవీణ్ కుమార్ హామీ ఇచ్చారు. రెవరెండ్ ప్రెస్ బిటర్ ఇంచార్జి యేసుదాస్,ఆనంద్ ఉన్నారు.

## పిల్లలకు ఆరోగ్య నిలయాలు అంగన్‌వాడీ కేంద్రాలు

అంగన్‌వాడి టీచర్ సూరంపల్లి మౌనిక

ప్రజాపక్షం/మద్దూరు/ధూళ్మిట్ట : గర్భిణీలకు పౌష్టికాహారం తప్పనిసరి అని, చిన్నారులకు వారి తల్లులకు పోషకాహార లోప నివారణ చర్యల్లో, అంగన్‌వాడీ సెంటర్లు భేష్‌గా పనిచేస్తున్నాయని, "తల్లి పిల్లలకు ఆరోగ్య నిలయాలు అంగన్‌వాడీ కేంద్రాలు" అని అంగన్‌వాడి టీచర్లు మౌనిక, సుధ, మంజులలు అన్నారు. శనివారం ధూళ్మిట్ట మండలం బెక్కల్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల ఆద్వర్యంలో గ్రోత్ మేళ కార్యక్రమం ఏర్పటు చేసినట్లు, ఇందులో భాగంగా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారం, తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించారు. పిల్లలకు అన్న ప్రాసన, చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చిన్నారులకు జన్మనిస్తున్న, ఇచ్చిన తల్లుల ఆరోగ్యంపై ఎప్పటికప్పుడూ అవగహాణ కల్పిస్తున్నట్లు అంగన్‌వాడి టీచర్లు తెలిపారు. పేద కుటుంబాల అమ్మలకు, చినారులకు సౌష్టిక ఆహారం అందించడానికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు



ఏర్పాటు చేసినవే ఈ అంగన్‌వాడీ కేందాలని, అమ్మఒడి నుండి అంగన్వాడికి వచ్చే చిన్నారులకు ఆ మాధుర్యాన్ని అందించే దిశగా అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ప్రత్యేక కృషి చేస్తూన్నట్లు, ఈ సందర్భంగా వారిని అభినందిస్తున్నట్లు గ్రామ కార్యదర్శి సిద్దేశ్వర్ ఆది, హెల్త్ సూపర్‌వైజర్ రోక్లిన్, ఎ.ఎన్.ఎమ్ శిరీష, ఆవా వర్కర్లు లత,మహేశ్వరి, ఆయాలు, చిన్నారులు, వారి తల్లులు తదితరులు పాల్గొంన్నారు.

## సకాలంలో కార్మికులకు వేతనాలు చెల్లించాలి



ప్రజాపక్షం/ఏటూరు నాగారం: అర్ధ ఆకలి అలమటిస్తున్న తమకు వేతనాలు చెల్లించి ఆదుకోవాలని గ్రామ పంచాయతీ కార్మికులు కోరారు. గత 3నెలలుగా ఏటూరు నాగారం గ్రామ పంచయతీ కార్మికులకు వేతనాలు రావడం లేదు అర్థ ఆకలితో ఉంటున్నారు. వేతనాలు అడజేసి తమ ఆకలి తీర్చాలినీ కోరుతూ ఏటూరు నాగారం గ్రామ పంచాయితీ కార్యాలయం ఎదుట శని వారం ఆందోళన చేపట్టారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జూనియర్ అస్సెంట్ రవిందర్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని విధానం అమలు జరపాలి. సకాలంలో జీతాలు ఇవ్వకుండా పనిచేపించుకోవడం దుర్మార్గం గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలి. ప్రతీ ఆదివారం ప్రభుత్వ ప్రకటించే పండగ సెలవాలను వర్తింపజేయాలి. ప్రతి నెల నిర్దిష్ట తేదీన జీతాలు వేయాలి. గ్రామపంచాయతీ కార్మికులను పర్మనెంట్ చేయాలి. మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి. గ్రామపంచాయితీ కార్మికులపై అధికారుల వేధింపులు, బెదిరింపులు ఆపాలి నీ కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్మికులు రవి, అనిల్, రాంబాబు, మినజు, సమక్క, ప్రమీల, పద్మ, రమణ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలన

ఎన్ .శంకర్ మండల విద్యాధికారి

ప్రజాపక్షం /సదాశివపేట : సదాశివపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శనివారం ఆత్మకూర్ ప్రాథమిక పాఠశాల ఆత్మకూర్ ప్రాథమిక పాఠశాల బొబ్బిలిగామ (ఎస్సీ) ప్రాథమిక పాఠశాల మాల పాహడు ప్రాథమిక పాఠశాల ఎట్టి గడ్డ సంఘం (ఎస్సీ) ప్రాథమికోన్నత పాఠశాల ఎట్టి గడ్డ సంఘం పాఠశాలలను ఎన్ .శంకర్ మండల విద్యాధికారి సందర్శించి పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అదే విధంగా అన్ని పాఠశాలలో తరగతి విద్యార్థుల పాఠ్యపుస్తకాల విషయాలను వారిగా పరిశీలించడం జరిగిందని తెలిపారు. మాలపాడు పాఠశాలలో విద్యార్థులు చాలా బాగా చదువుచున్నారని ప్రధానోపాధ్యాయులు గోవింద్ రావు ను అభినందించడం జరిగింది. ఎట్టి గడ్డ సంఘం ఎస్సీ కాలనీలో పాఠశాలలో



మాధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగింది. భోజనానికి సరిగా అందించాలని సూచించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్ శంకర్ తెలిపారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయుఉల నాగరాణి, జలజ, గోవింద్రావు వెంకటేశం, అక్బర్ సిఆర్పీలు నింజన్ రాజేశ్వర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాల కార్మికుల చట్టంపై అవగాహన




ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి: జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఉత్తర్వుల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మేన్ ,జిల్లా న్యాయమూర్తి జి. భవాని చంద్ర సూచనలతో ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ శనివారం ఎంఎన్ఆర్ స్కూల్ ఫసల్ వాది, ఎంఎన్ఆర్ నందు న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సు నందు ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్జీ రమేష్ మాట్లాడుతూ పిల్లలు అందరు బాగా చదువుకోవాలన మీ లక్ష్యాలను ఏర్పాచుకోవాలని తల్లి దండ్రులను ,గురువులను గౌరవించి వారి సలహాలు సూచనలతో చదువుకిన బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని తెలిపారు. పిఓసిఎస్ఓ చట్టం బాల్యవివాహ చట్టం, బాల కార్మికుల చట్టంపై అవగాహన కల్పించారు. అమ్మాయిలు, అబ్బాయిలు సాంఘీక మాధ్యాలకు దూరంగా ఉండాలని స్మార్ట్ ఫోన్‌లను ఎక్కువగా వాడరాదని తెలిపారు. చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ సదస్సు నందు జడ్జీ బి. రమేష్, ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళి

ఫోరమ్ ఫర్ బెటర్ నాయకులు



ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి: బాబు జగ్జీవన్ రామ్ 38 వ వర్ధంతి సందర్భంగా ఫోరమ్ బెటర్ సంగారెడ్డి నాయకులు బాబు జగ్జీవన్‌రామ్‌కు నివాళి అర్పించారు. అణగారి వర్గాల అభ్యున్నతికి పోరాడిన సంఘ సంస్కర్త స్వాంతంత్ర సమరయోదులు భారత దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 38 వ వర్ధంతి సందర్భంగా పోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్రీధర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ పోరాట స్పూర్తితో సామాజిక బాధ్యత ఉన్న ప్రతి ఒక్కరు. అణగారి వార్గల అభ్యున్నతికి ,సంక్షేమం కొరకు బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు. కృషి చేయాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో పోరమ్ ఫర్, సంగారెడ్డి, ఉపాధ్యక్షుడు. సజ్జాద్ ఖాన్ ప్రదాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్ సహ కార్యదర్శి శ్రీకాంత్ పాండు రంగం తదితరులు పాల్గొన్నారు.

## పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలి

ప్రజాపక్షం/గజ్వేల్: చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలని తద్వారా వారికి సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని వర్గల్ ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని వేలూరు అంగన్వాడీ కేంద్రంలో వైద్య సిబ్బందితో కలిసి ఆరేళ్లలోపు చిన్నారుల బరువు, ఆరోగ్య పరిస్థితులు పరిశీలించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. పిల్లల్లో వయసుకు తగిన బరువు ఉండాలని, ఒకవేళ తక్కువ ఉంటే వారికి వివిధ రకాల పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. దీంతో శక్తివంతమైన శరీరం, జీవన పరిమాణం పెరుగుతుందని అన్నారు. నిర్లక్ష్యం చేసిన పక్షంలో పోషకాహార లోపం ఫలితంగా వివిధ రకాల వ్యాధులు సోకే ప్రమాదం ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులు చిన్ననాటి నుండే తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈనెల పదవ తేదీ వరకు అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారుల బరువు తీసే కార్యక్రమం కొనసాగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరికృష్ణారెడ్డి, అంగన్వాడి సిబ్బంది హరిత తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

## మెనూ ప్రకారం ఆహారం అందించాలి
## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించాలని ఆదేశించారు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ,శనివారం పలిమెలలోని కేజీబివి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఈ సందర్భాంగా పాఠశాల పరిసరాలను పిరశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వ్యాధుల బారిన పడకుండా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు.పాఠశాలలో పెండింగ్‌లో ఉన్న మరమ్మత్తు పనులను పూర్తి చేయాలని పంచాయతిరాజ్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.విద్యార్థులకు తరుచూ వైద పరీక్షలు నిర్వహిస్తూ అనారోగ్యాం బారిన పడకుండా చూడాలని అన్నారు. కళాశాల ఆవరణలో మునగ ,చింత, కరివేపాకు తదితర మొక్కలు నాటాలని సూచించారు.విద్యార్థులకు అదనపు మరుగు దొడ్లు మంజూరు చేయాలని ఎస్ఓ చేసిన విజ్ఞప్తికి మంజూరు చేస్తామని అన్నారు. హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు,పిఆర్ ఈఈ దిలీప్,తహసీల్దార్ హేమ,ఎంపిడిఓ శ్రీనివాస రావు,తదితరులు పాలొన్నరు.

## శాసనమండలి వైస్ చైర్మన్‌ను కలిసిన బిఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** తెలంగాణ రాష్ట్ర శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్‌ను నిజాంపేట మండల పరిధిలోని కె వెంకటాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని గ్రామ బిఆర్ఎస్ నాయకుడు కాస దయాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనమండలి వైస్ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలసి మాట్లాడడం జరిగిందని అనంతరం శాలువా కప్పి సన్మానించడం జరిగిందన్నారు. వైస్ చైర్మన్ నిధుల నుండి వెంకటాపూర్ గ్రామానికి బీసీ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా గ్రామ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగిందన్నారు. గ్రామానికి సంబంధించిన (సిఎంఆర్ఎప్) సీఎంఆర్ఎఫ్ దరఖాస్తు ఫారాలను సమర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధరాములు, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పోలీసుల వాహన తనిఖీలు



**ప్రజాపక్షం/ఏటూరు నాగారం :**మండల కేంద్రంలోనీ ఐటీడీఏ కార్యాలయం ఎదుట పలు ప్రధాన కూడలిల వద్ద శుక్రవారం ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో ముమ్మరంగా పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. మారుమూల ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేకంగా నిఘ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసుల ప్రత్యేక నిఘాతో చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తూ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వాహనాల సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు డ్రైవింగ్ చేస్తున్నప్పుడు హెల్మెట్ ధరించాలన్నారు. అతి వేగంగా ప్రయాణించడం. మద్యం సేవించి ప్రమాదకర డ్రైవింగ్ చేయడం. త్రిబుల్ డ్రైవిగ్ చేయడం చట్ట విరుద్ధమన్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ .సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

## శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ సేవలు మరువలేనివి



**ప్రజాపక్షం/మల్హర్ :** హిందూ జాతీయవాద నాయకులు, హైందవ ఏకీకరణకు తోడ్పడిన ఉద్యమ నేత భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ సేవలు మరువలేనివని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు, బిజెపి మల్హర్ రావు మండల అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్ అన్నారు. శనివారం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా మండల కేంద్రమైన తాడిచర్ల లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారతీయ జన సంఘ్ ను స్థాపించి హైందవ ఏకీకరణకు తోడ్పడిన మహనీయులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని ఏక్ దేశమే దో విధాన్ దో ప్రధాన్ నహి చెలేంగే అంటూ జాతీని జాగృతం చేసి ప్రాణ త్యాగం చేసిన మహనీయులు అని కొనియాడారు. అనంతరం ప్రదాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు అమ్మ పేరుతో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో శక్తి కేందర్ం ఇంచార్జీ మల్లెవేణి రమేష్, బూత్ అధ్యక్షులు తోకల గట్టయ్య, అంగజాల సంజీవ్, బిజెపి నాయకులు కోట నవీన్, ఊదరి మహేష్, నిషాన్, చిగురు సంజీవ్, కుమార్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## మొరం అక్రమ రవాణాను అరికట్టాలి

### ధర్మసమాజ్ పార్టీ డిమాండ్



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలం గాంధీ నగర్ మైలారం గ్రామాల గుట్ట నుండి అక్రమంగా మొరం తరలిస్తున్నారని ఈ అక్రమ రవాణాను అరికట్టాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి మండల నాయకులు కుర్రి స్వామినాథన్ జిల్లా ఉపాధ్యక్షులు కోకిల జితేందర్ ఆధ్వర్యంలో శనివారం ఇంచార్జ్ తహసిల్దార్ భాస్కర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైలారం గ్రామం గుట్ట నుండి గత కొన్ని రోజుల నుండి మైనింగ్, రెవిన్యూ పరిమిషన్ తీసుకోకుండా అక్రమార్కులు రాత్రింబగళ్లు గుట్టపై నుండి మొరాన్ని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఇదంతా అధికారుల కనుసన్న లోనే జరుగుతుందని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే మైలారం గుట్టపై నుండి మొరాన్ని తరలించకుండా గుట్టను, ప్రకృతిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చెన్నూరి నరసింహ, మండ ల కార్యదర్శి కండే సదయ్య,పసుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర విఆర్ఎల వారసుల సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

### జిల్లా అధ్యక్షుడిగా చెన్నాపురి హరీష్



**ప్రజాపక్షం / జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర 61 సంవత్సరాల గ్రామ రెవెన్యూ సహయకుల (విఆర్ఏ) సంఘం నూతన జిల్లా కమిటీని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన అధ్యక్షుడుగా చెన్నాపురి హరీష్ ను జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. జిల్లా ఉపాధ్యక్షులుగా గడ్డం రమేష్, ప్రధాన కార్యదర్శి భూతం రాజు, కోశాధికారిగా చెన్నూరి కర్ణాకర్,జిల్లా కోకన్వీనర్‌గా గంధం సురేష్ ను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షడు హరీష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 20,555 మంది విఆర్ఎలు ఉన్నారని, అందులో జివో నెంబర్ 81,85 ప్రకారం 16,758 మందిని రెగ్యులర్ చేసి గత ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించిందని అన్నారు. మిగిలిన 61 సంవత్స రాలు దాటిన 3,797 మంది విఆర్ఏల వారసులకు కూడా ఉద్యోగాలు ఇవ్వాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వం జివో నెంబర్ 81,85 జారీ చేసిందని అన్నారు. ఈ సర్క్యులర్ జారీ చేయబడి సుమారు సంవత్సర కాలం గడుస్తుందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 61 సంవత్సరాలు దాటిన విఆర్ఎల వారసులకు ఈ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వడం లేదని అ న్నారు. ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం మమ్ములను గుర్తించి విఆర్ఎల వారసులకు వెంట నే ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కమిటి సభ్యులు మేదరి సతీష్ కు మార్, మేనకా, సాయి, భద్రయ్య,రాజబాపు పాల్గోన్నారు.

## జర్నలిస్ట్ రాజు కుటుంబానికి ఆర్థిక సాయం

### కౌడిపల్లి యువ నాయకులు పోల నవీన్



**ప్రజాపక్షం/కౌడిపల్లి :**మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలోని T99 న్యూస్ జర్నలిస్ట్ రాజు అకాల మరణం పట్ల కౌడిపల్లి యువ నాయకులు పోల నవీన్ వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని నింపి వారి కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. పోల నవీన్ మాట్లాడుతూ ఇకపై వారి కుటుంబ సభ్యులకు ఏ అవసరం ఉన్న ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నా దృష్టికి తీసుకువస్తే నాకు తోచిన సహాయం చేసి మీ కుటుంబానికి అండగా ఉంటానని తెలియజేశారు. గ్రామంలో ఎవరైనా బీద కుటుంబా సభ్యులు చనిపోతే వారి కుటుంబాలకు ఆదుకోవడం జరుగుతుందని సమాచారం యువసేన దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు.

## మొక్కలు నాటిన బిజెపి నాయకులు



**ప్రజాపక్షం/నిజాంపేట్ :**నిజాంపేట మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో శ నివారం రోజున శ్యాం ప్రసాద్ ముఖర్జీ జన్మదిన సందర్భంగా మొక్కలు నారడం జరిగింది. ఈ సందర్భంగా మండల బిజెపి పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ ఏక్ దేశ్ మే దో నిషాన్ దో విధాన్ దో ప్రధాన్ నహి చాలేగా అని నినదించిన శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు జయంతి సందర్భంగా మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు అమ్మ కోసం ఒక చెట్టు కార్యక్రమంలో భాగంగా నిజాంపేట మండల కేంద్రంలో బిజెపి నాయకులు కార్యకర్తలు సుమారు 50 చెట్లు నాటడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు గెరిగేంటి బాబు, మేకల రమేష్, సీనియర్ నాయకులు సిద్ధ రాంరెడ్డి, ఆముద రాజు, జిపి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్‌లో ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు



**ప్రజాపక్షం/నిజాంపే ట్ :** నిజాంపేట మం డల పరిధిలోని రాంపూర్ జిల్లా పరిషత్ ఉ న్నత పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు రమేష్ బాబు, శ్రీనివాస్ గార్లకు ఘనంగా వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. గత దశాబ్ద కాలం నుండి పాఠశాలకు వారు చే సిన సేవలను అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ శ్రీమతి యాడారం ఇంద్ర గారు మండల కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్ గౌస్ కొనియాడారు. అదేవిధంగా బదిలీపై వచ్చిన నూతన ఉపాధ్యాయులు ఈశ్వరయ్య శ్రీమతి సుకన్య నరేష్ చంద్రకాంత్, కుమార స్వామి లకు ఆహ్వానం పలకడం జరిగింది. పధానోపాధ్యాయులు శ్రీ పద్మా రెడ్డి, అర్జున్ గారు పాఠశాల పూర్వ విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముద్ద చర్మ వ్యాధి నివారణకు టీకాలు

**ప్రజాపక్షం/కౌడిపల్లి :**మండల పరిధిలో వసూరం తండాలో శనివారం పశువులకు లంపిస్కిన్ వ్యాధి నివారణకు టీకాలు ఇచ్చినట్లు పశువైద్య సహాయకులు చెన్నయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌడిపల్లి మండలంలో ఇప్పటి కైతే ఎక్కడ కూడా లంపిస్కిన్ వ్యాధి లక్షణాలు లేవని అయినప్పటికీ ముందు జాగ్రత్తగా టీకాలు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సుజాత పాల్గొన్నారు.

# వన మహోత్సవం లక్ష్య సాధనకు కృషి

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి:** వనమహోత్సవ కార్యక్రమం కింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు ప్రణాళికా బద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులకు సూచించారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వన మహోత్సవం కార్యక్రమంపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి అన్ని శాఖల జిల్లా అదికారులు ,మున్సిపాలిటీ కమీషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వన మహోత్సవాలు 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వజ్రోత్సవ,వనమహోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. ప్రధానంగా ప్రస్తుత 2024 సీజన్‌లో ఆయా శాఖల వారీగా వన మహోత్సవంలో భాగంగా మున్సిపాలిటీలకు , గ్రామీణ ప్రాంతాలల్లో 35,800 లక్షల మొక్కలు నాటాల్సిన లక్ష్యాలను గుర్తు చేస్తూ అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలోని గ్రామా పంచాయతీల వారిగా నాటిన మొక్కల వివరాలు సమర్పించాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ భూములు ఖాళీగా ఉండకుండా మొక్కలు నాటేలా పంచాయతీ సెక్రటర్లకు తగు ఆదేశాలు ఇవ్వాలన్నారు. నిర్దేశిత లక్ష్యాన్ని అదిగమించేల చొరవ చూపాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. వర్షాకాలం సీజన్ ప్రారంభం అయినందున విరివిగా మొక్కలు నాటాలని ,దీనిని ప్రాదాన్యత అంశంగా తీసుకోవాలని, ఆవెన్యూ ప్రాంటేషన్లు మోడల్ స్కూల్స్, ప్రాగణాలల్లోను కేజీబీవి కళాశాల్లోను నీర్ణీత గడువు లోపు లక్ష్యం పూర్తి చేయాలని సూచించారు. లక్ష్యాల సాదన కోసం అనువైన స్థలాలను గుర్తిస్తూ మొక్కలు నాటడంతో పాటు జియో ట్యాగింగ్ పూర్తి చేయాలని ఏకకాలంలోఈ పనులు జరగాలన ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు రోడ్డుకు ఇరువైపుల ఖాళీ ప్రదేశాలతో పాటు చెరువులు, కాలువ, కట్టపైన పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటి సంరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో పట్టణాలలో ఇంటి ఇంటికి పూలు పండ్ల మొక్కలను అందచేయాలని సూచించారు. త్వరగా నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా వంద శాతం మొక్కలు నాటించాలని అధికారులను ఆదేశించారు. వనమహోత్సవ కార్యక్రమం ప్రగతి గురించి రోజు వారీగా నివేధికలు సమర్పించడంతో పాటు వివరాలను వెంట వెంటనే ఆన్‌లైన్లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పచ్చదనం,పర్యావరణ పరిరక్షణతో ముడిపడిన వనమహోతసవ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు ప్రాదాన్యత నిస్తూ లక్ష్యాల సాధనకై పకడ్బందీ ప్రణాళికలు రూపోందించుకుని తదనుగుణంగా అంకితభావంతో కృషి చేయాలన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులను కూడా బాగాస్వామ్యం చేయాలని సూచించారు. పెద్ద ఎత్తున మొక్కలు నాటిలా కార్యక్రమాలను రూపొందించిన సమయంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలను ఆహ్వానించాలని గ్రామీణ ప్రాంతాలలో మండల ప్రత్యేక అదికారులను భాగస్వాములు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పిడి డిఆర్డీ జ్యోతి, డీఈఓ వెంకటేశ్వర్లు ఎఫ్ఆర్ఓ వీరేందర్ బాబు డిపిఓ సాయి బాబా జిల్లా అదికారులు మున్సిపల కమీషనర్లు సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేరుకే పెట్రోల్ బంకు

పెట్రోల్ డీజిల్ లేక ఇబ్బందులకు గురవుతున్న వాహనదారులు



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రంలోని హెచ్ పి పెట్రోల్ బంకులో గత ఐదు రోజుల నుండి పెట్రోల్ డీజిల్ లేక నో స్టాక్ బోర్డు దర్శనమివ్వడంతో పెట్రోల్ డీజిల్ కొరకై వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వానకాలం సీజన్ నేపథ్యంలో ట్రాక్టర్ దున్నకాల కొరకై ట్రాక్టర్ యాజమాన్యులు డీజిల్ కోసం రామాయంపేట లేదా భూంపల్లి వెళ్లే పరిస్థితి నెలకొంది. పెట్రోల్ బంకు నెలరోజులు నడిచిన దాఖలాలు లేకుండా పోతుంది. ఇకనైనా బంకు నిర్వాహకులు పెట్రోల్ డీజిల్ కొరత లేకుండా చూడాలని వాహనదారులు వేడుకుంటున్నారు.

## మొక్కలు నాటిన బిజెపి నాయకులు



**ప్రజాపక్షం/పాలకుర్తి:** శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా బీజేపి రాష్ట్ర పార్టి పిలుపుమేరకు ఆ పార్టీ మండల అధ్యక్షుడు దుంపల సంపత్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించి శనివారం మండల కేంద్రంలోని పంచగుళ్ల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ దేశభక్తికి నిలువుటద్దం, నిరాడంబరతకు నిదర్శనం, అఖండ భారతదేశ స్పూర్తిని యువత గుండెగుండెలోను రగిలించిన జాతీయవాది శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కిసాన్ సెల్ కన్వీనర్ మంచినీళ్ల ఉపేందర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్, పట్టణ అధ్యక్షుడు పబ్బ సంతోష్, శాతాపురం మాజీ సర్పంచ్ వేల్పుల దేవరాజ్, ఈర్ల రాజు, సురేష్, కర్ణాకర్, రాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి



**ప్రజాపక్షం/రాయపర్తి:** అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని బాబు జగ్జీవన్ రామ్ అంబేద్కర్ విగ్రహాల కమిటీ అధ్యక్షుడు ఐత రాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జగ్జీవన్ రామ్ అంబేద్కర్ విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 38 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ ఉప ప్రధానిగా ఎన్నో సేవలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కంతుల జంపీ, ఐత కుమార్,ఐత సుధాకర్, పీరని యాకయ్య, ఐత శంకర్, పీరని రవీందర్, మంద సంపత్, పీరని ప్రవీణ్, దమ్మిడి చందు, గారే కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# ధరణి పెండింగ్ ఫైల్స్ రిజక్టేనా..

రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న బాధిత రైతులు


**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధరణిలో నెలకొన్న పెండింగ్ భూముల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన విషయం విధితమే. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి టీఎం 33 ఆప్షన్ ఆన్‌లైన్ పేరిట బచ్చన్నపేట మండలంలో 550పై చిలుకు రికార్డుకు రాని భూములపై దరఖాస్తులు చేసుకున్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా దరఖాస్తులను పరిశీలించి మోకాపై రైతు భూమి ఉందా లేదా సంబంధిత ఎంఆర్ఐ, సర్వేయర్లతో మోకా ఎంక్వైరీ చేయడం జరిగింది. మోకాపై రై తు ఉండే పంట సాగు చేసుకున్న వివరాలను తెలుసుకుని పక్క రైతుల స్టేట్‌మెంట్ తీసుకుని ఎంక్వైరీ రిపోర్టు రాసి సంబంధిత అధికారులకు తహశిల్దార్ కార్యాలయం నుండి ఆన్‌లైన్ చేయడం జరిగిందని, తిరిగి సంబంధిత అధికారులు అదే ఆన్‌లైన్‌లో వందకు 20శాతం కూడా రైతులకు న్యాయం జరుగలేదు. దీనికి కారణం పెద్ద మొత్తంలో రిజెక్ట్ చేయడమేనని, భూమిపై ఉన్నప్పటికి సాగు చేస్తున్నప్పటికీ, పక్క రైతుల స్టేట్‌మెంట్ ఇచ్చినప్పటికి ఎందుకు రిజెక్ట్ అవుతున్నాయని రెవెన్యూ కార్యాలయంలో అధికారులను బాధిత రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై రైతులు కార్యాలయం చుట్టూరా చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. దరఖాస్తుల రిజెక్టుపై సంబంధిత తహశిల్దార్‌ను వివరణ కోరగా (ఆర్ఎస్) రికార్డు ప్రకారం ఉన్న భూమి కన్నా ఎక్కువ పెంచలేని, రికార్డు ప్రకారం అట్టి భూమిలో నమోదుకు ఖాళీ ఉన్నప్పుడే దరఖాస్తుదారునికి భూమి ఎంట్రీ చేయగలమని, రికార్డుకు ఎక్కువ పెంచి నమోదుచేసే ఆప్షన్ లేదని వెల్లడించారు.

## అట్టడుగు వర్గాల అభివృద్ధికి బాబు జగ్జీవన్‌రామ్ కృషి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం బాబు జగ్జీవన్‌రామ్ అహర్నిశలు కృషి చేశారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిలు అన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ వర్థంతి సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఝాన్సిరెడ్డిల ఆదేశాల మేరకు శనివారం మండల కాంగ్రెస్ పార్టి కార్యాలయంలో డా. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టిలో 40 ఏళ్లపాటు పనిచేసి, కేంద్ర మంత్రిగా, ఏఐసీసీ ప్రెసిడెంట్‌గా, భారత ఉప ప్రధానిగా భారతదేశానికి విశిష్ట సేవలు అందించారన్నారు. అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం డా. బాబు జగ్జీవన్‌రామ్ చేసిన పోరాటం మనువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలువేరు కృష్ణమూర్తి, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గాదెపాక భాస్కర్, ఈరవెన్ను గ్రామపార్టి అధ్యక్షుడు బిర్రు సోమేశ్వర్, లొంక సురేష్, దేవేందర్, కత్తుల రాజు, పసులాది ఐలయ్య, బానోతు రెడ్యా, మారయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ



**ప్రజాపక్షం/జనగామ టౌన్ :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ ఏబీవీ హైస్కూల్లో విద్యార్థులకు స్కూల్ టీచర్స్ సహకారంతో ఉచితంగా నోట్ బుక్స్, పెన్నులను పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ సెక్రటరీ, కరెస్పాండెంట్ మహంకాళి హరిశ్చంద్రగుప్త మాట్లాడుతూ పేద పిల్లలకు ఉచితంగా నోట్‌బుక్స్, పెన్నులు పంపిణి చేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శోభ కిరణ్, కొత్తూరు వాసు, జైన శశికళ, ఎర్రం రాజ్యలక్ష్మి, లగిశెట్టి విజయ్, పీఈటీ నాగరాజు, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# వాతావరణ పరిరక్షణ అందరి బాధ్యత



**ప్రజాపక్షం/ఆత్మకూరు:** వాతావరణ పరిరక్షణ అందరూ బాధ్యతగా తీసుకొని అమ్మ పేరుతో ఒక్క మొక్కను నాటి సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్గవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, పరకాల నియోజకవర్గ బీజేపీ ఇన్‌ఛార్జి డాక్టర్ కాళీ ప్రసాద్ అన్నారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి పురస్కరించుకొని ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన ఏక్ పేడ్ మాకే నామ్ పేరుతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి, పరకాల నియోజకవర్గ బీజేపీ ఇన్‌ఛార్జి డాక్టర్ కాళీప్రసాద్ మొక్కలు నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీజేపీ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల నిరుపేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ వారికి అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్‌గౌడ్, మండలాధ్యక్షుడు బలవంతుల రాజు, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగల్లు శ్రీకాంత్‌రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు రాజు, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగల్లు శ్రీకాంత్‌రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు ఇరుసట్ల సదానందం, కిసాన్‌మోర్చా నియోజకవర్గ కోకన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, ఆర్‌టీఐ జిల్లా కన్వీనర్ ఎద్దులాపురం శ్రవణ్‌కుమార్, ఓబీసీ జిల్లా కార్యదర్శి సముద్రాల రవి, మాజీ ఎంపీటీసీ బయ్యా రమరాజు, బీజేపీ జిల్లా నాయకుడు రేమిడి స్రవంతి, మహిళా మోర్చా మండలాధ్యక్షురాలు వేములపల్లి శ్రీలత, మాచర్ల స్వామి, పాయిరాల రాజేందర్, బయ్య శ్రీనివాస్, కుక్కల కుమారస్వామి, గుండెబోయిన మధు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని పెంచికలపేట, ఆత్మకూరులో ఇటీవల అనారోగ్యంతో కందకట్ల లక్ష్మి, జాగిలకు విజయ మృతిచెందగా వారి కుటుంబాలను డాక్టర్ కాళీ ప్రసాద్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# జిల్లాలో 'సోహం అకాడమీ రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్' శిక్షణ

## విద్యాశాఖ అధికారి ఎస్ .వెంకటేశ్వర్లు

**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి:** విద్యారంగంలో నూతనోతదయాన్ని చూ పించే లక్ష్యంతో సోహం ఆకాడమీ ఆఫ్ హ్యూమ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో " రోబోటిక్స్ ఇన్ ఆకాడెమిక్స్ (RIA) పేరట ప్రభుత్వ పాఠశాలలు ఐనా జిల్లా ప రిషత్ ఉన్నత పాఠశాల ఇస్నాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోతిరెడ్డి పల్లి గవర్న మెంట్ ఉన్నత పాఠశాల (బాలురు) సంగారెడ్డి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల సంగారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొగర్ పల్లిలో శనివారం 8,9 తరగతులకు చెందిన 650 మంది విద్యార్థులకురోబోటిక్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రోబోటిక్స్ సంస్థ ప్రతినిధు లు కోమరగిరి సహాదేవ్ ప్రోగ్రాం వ్యవస్థాపకులు డైరెక్టర్ మాట్లాడుతూ రోబోటిక్స్ అనే ఉత్తేజకరమైన ప్రపంచానికి విద్యార్థులను పరిచయం చేయడం ,వారి సమస్య నైపుణ్యాలను సృజనాత్మకమైన ఆలోచన నైపుణ్యాలను పెం పొందించడానికి ఈ కార్యక్రమం రూపొందించబడిందన్నారు. సంస్థ ప్రతినిధులు ప్రోగ్రాం కో ఆర్డినేటర్స్ బోరపల్లి జేశ్వంత్ రోబోటిక్స్ ఇంజనీర్స్ క్లబ్ కో ఆర్గినేటర్స్ ఇన్నోవేషన్ కోచ్స్ పాల్గొన్నారు. డిఈఓ మాట్లాడుతూ గత 3 విద్యా సంవత్సరాల నుండి తెలంగాణ మొత్తంలో 14 జిల్లాలో 230 పాఠశాలలో 34,571 మంది విద్యార్థులకు రోబోటిక్స్ పై అవగాహ కల్పించామన్నారు. ఈ సంవత్సరం మరింత ఎక్కువ పాఠశాలలకు ఇతర జిల్లాలకు ఈ కార్యక్రమాన్ని విస్తరించనుందని ఈఓ తెలిపారు. ఈజిల్లా విద్యాశాఖ అదికారి ఎస్. వెంకటేశ్వర్లు సిఎంఓ వెంకటే శం, ఎ.ఎం.ఓ అనురాధ ,జిల్లా సైన్స్ ఆపీసర్ సిద్దారెడ్డి కోండాపూర్ ఎంఈఓ భీమ్ సింగ్ పాఠశాల ప్రదానోపాద్యాయులు దశరథ్ పాఠశాల రోబోటిక్స్ ఇంచార్జీ బి నరేందర్ పాల్గొన్నారు.

# దూరవిద్యలో క్లీన్ అండ్ గ్రీన్



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** కాకతీయ విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రంలో శనివారం సంచాలకులు ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం పర్యవేక్షణలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దూర విద్యా కేంద్రంలో చెత్త చెదారం లేకుండా పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. అనంతరం సంచాలకులు ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, వర్షకాల సీజన్‌లో క్రిమి కీటకలు దరిచేరకుండా చూసుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.మన ఆరోగ్యాలు బాగుండాలంటే పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. దూర విద్య ఉద్యోగులు స్వచ్చందంగా పరిసరాలు పరిశుభ్రం చేసినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యకమ్రంలో డిప్యూటి డైరెక్టర్లు డాక్టర్ సంగాని మల్లేశ్వర్, బట్టి వెంకట గోపీనాథ్, డాక్టర్ వి,జగన్, నల్లాని శ్రీనివాస్, డాక్టర్ కొట్టె భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగీవన్ రామ్ ఆశయాలకోసం కృషి



**ప్రజాపక్షం/ధర్మసాగర్ :** డాక్టర్ బాబు జగీవన్ రామ్ ఆశయాలకోసం కృషి చేయాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు గంగారపు శ్రీనువాస్ అన్నారు.హనుమకోండ జిల్లా ధర్మసాగర్ మండలకేంద్రము ఉన్న బాబు జగీవన్ రామ్ 38 వ వర్థతి సందర్బంగా పూలమాలలు వేసి ఘనముగా శనివారం వర్ధతిని జరుపుకోన్నారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ,దేశసమగ్రతకు జాతి సమైక్కతకు కృషి చేసి రాజ్యాంగానికి కాపలాదారుడుగా వ్యహరించారని అన్నారు.దళితులు అభ్యున్నతికి అహర్నిలు శ్రమించిన నాయకుడు అని అన్నారు వారి అశయ సాదనకోసవ ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు,ఈకార్యక్రమములో ఎంఆర్‌పిఎస్ నాయకులు పుట్ట దేవరాజు,కోట్టె దేవరాజు,శంకర్,శ్రీనువాస్,రవి,కరియప్ప,రాహుల్ రమేష్ తదితరులు పాల్గోన్నారు.

# గంజాయి అమ్ముతూ పట్టుబడ్డ నేరస్తులను అరెస్ట్



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** గంజాయి అమ్ముతూ పట్టుబడ్డ నేరస్తులను అరెస్ట్ చేయడం జరిగిందని జనగామ సీఐ ఎల్ రఘు తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడుతూ జనగామ పట్టణంలో పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా కళ్లెం కమాన్ వద్ద ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో పోలీసులు వారిని పట్టుకుని విచారించగా వారి వద్ద గంజాయి ఉం దని తెలిపారన్నారు. మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన గుండె సాయి తేజ, జనగామకు చెందిన నంగునూరి ప్రేమ్ లెస్లీ వద్ద నుండి 150 గ్రాముల గంజాయిని సీజ్ చేయడం జరిగిందన్నారు. దీని విలువ మార్కెట్లో రూ.4వేలుగా ఉంటుందన్నారు. నిందితులను పోలీస్ స్టేషన్‌కు తరలించి వారిపై కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు.

# మొక్కలు నాటిన బిజెపి నాయకులు



**ప్రజాపక్షం/శివ్వంపేట :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు " అమ్మ " పేరున శనివారం బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పెద్దపులి రవి ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘు వీరారెడ్డి ముఖ్య అతిథులుగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అమ్మ పేరు తో కార్యక్రమంలో భాగంగా మం డల కేంద్రమైన శివ్వంపేటతో పాటు పెద్దగొట్టిముక్కుల గ్రామంలో బీజేపీ నాయకులు మొక్కలు నాటి నీరు పోశారు. ఈసందర్బంగా రాష్ట్ర నాయకులు రఘువీరరెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి పిలుపు మేరకు నిర్వహిస్తున్న " అమ్మ " పేరుతో కార్యక్రమంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాలు పంచుకోవడం గొప్పదిగా భావిస్తున్నామన్నారు. మండల పార్టీ అధ్యక్షులు రవి మాట్లాడుతూ అన్ని గ్రామాలలో " అమ్మ " కార్యక్రమం ద్వారా మొక్కలు నాటుతామన్నారు. ఈకార్యక్రమంలో ఎస్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చెన్నాపూర్ ఎరుకలి బిక్షపతి, బీజేపీ మండల పార్టీ ఉపాధ్యక్షులు నారాయణగారి వినోద్, బీజేవైఎం మండల అధ్యక్షులు బల్కంపేట భాస్కర్, కొండల్ రావు, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు భాస్కర్, రాంజీ నాయక్,సికిందర్, నర్సిములు, నాగులు, బాలమల్లేష్, పోచయ్య, శివశంకర్, మల్లేష్, మోనెగారి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల పెండింగ్ బిల్స్ మంజూరు గాక తీవ్ర ఇబ్బందులు

## మాజీ సర్పంచుల ఆవేదన



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** గ్రామ పంచాయితీల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన బిల్లులను వెంటనే చెల్లించేలా ప్రభుత్వంపై వత్తిడి తేవాలని భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేందర్ రెడ్డిని సర్పంచుల ఫోరం అధ్యక్షులు గూడూరు లక్ష్మీ నరసింహా రెడ్డి,ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్, ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్ లు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.వారు మాట్లాడుతూ గడిచిన 5 సంవత్సరాల కాలంలో గ్రామాల అభివృద్ధి కొరకు సొంత డబ్బును వెచ్చించి పనులను పూర్తి చేశామని,కొన్ని చోట్ల అప్పుచేసి పనులు చేపట్టామని వివరించారు. ఇప్పటివరకు బిల్లులు చెల్లింపు జరగకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.వినతి పత్రం తీసుకున్న ఎమ్మెల్యే మహేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారని నత్తి మల్లేష్ ముదిరాజ్ తెలిపారు. బిజెపి నాయకులు భాషబోయిన చంద్రశేఖర ముదిరాజ్, కుమ్మరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి తహసీల్దార్‌గా శ్రీనివాస్

**ప్రజాపక్షం/పాలకుర్తి:** పాలకుర్తి నూతన తహశిల్దార్‌గా పొట్టబత్తుల శ్రీనివాస్ శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన తహశిల్దార్ వెంకటేశం గ్రేటర్ హైధరాబాద్‌కు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో జిల్లా కలెక్టరేట్‌లో సూపరిండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ పాలకుర్తి తహశిల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎవరైనా సమస్యలుంటే నేరుగా కార్యాలయానికి వస్తే వాటికి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

# ప్రపంచ జూనోసిస్ డేను నిర్వహించిన అధికారులు

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జులై 6వ తేదీ ప్రపంచ జునోసిస్ డేను పురస్కరించుకుని జనగామ పశుసంవర్ధక శాఖ అధికారులు యాంటీ రేబిస్ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ ఎల్ మనోహర్ మాట్లాడుతూ జంతువుల నుండి మనుషులకు, అలాగే మనుషుల నుండి పశువులకు సంక్రమించే వ్యాధులను జునోటిక్ వ్యాధులు అంటారన్నారు. జునోటిక్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు తెలియజేశారు. ఈ వ్యాధులు నివారించడం కొరకు ప్రతి సంవత్సరం జంతువులకు ముఖ్యంగా కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు ఇప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారులు డాక్టర్ వై నర్సయ్య, డాక్టర్ శ్రీనాథ్, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్‌సి వర్గీకరణ పోరాటానికి 30ఏళ్లు



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భవించి 30ఏండ్ల పూర్తిచేసుకున్న నేపథ్యంలో ఊరురా జెండా ఎగురవేయాలని మహాజన సోషలిస్టు పార్టీ హనుమకొండ జిల్లా ఇంచార్జ్ బండారు సురేందర్ మాదిగ అన్నారు. శనివారం మండలంలోని ములుకనూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. 30ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో ఆటుపోట్లను ఎంఆర్‌పిఎస్ తట్టుకొని నిలబడిందన్నారు. చిన్న పిల్లలకు గుండె ఆపరేషన్లు మొదలుకొని వృద్ధులు, వికలాంగులకు పింఛన్లు, దళితులపై వివక్షతో జరిగే హత్యలు అత్యాచారాలపై ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు వంటి అనేక విజయాలు సాధించిందన్నారు. ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్‌లో జరుగనున్న మాదిగల ఆత్మగౌరవ కవాతు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ మాట్ల వెంకటస్వామి, తాళ్లపల్లి మధుకర్, నక్క సునీల్, పార్నందుల సురేష్, మాడుగుల ప్రభుదాస్, వర్కిల్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ములుకనూరులో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు అంబేద్కర్ చౌరస్తాలో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1930లో దండి ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నారని, స్వాతంత్ర్య అనంతరం మొదటి సార్వత్రిక ఎన్నికల్లో గెలుపొంది దేశ కార్మిక మంత్రిగా బాధ్యతలు చేపట్టారన్నారు. కార్మికులను వెట్టిచాకిరీ నుండి విముక్తి కలిగించేందుకు కార్మిక చట్టాలు రూపొందించారని తెలిపారు. దేశంలో అనేక సంఘ సంస్కరణలను తీసుకువచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెప్యాల ప్రభాకర్, డ్యాగల సారయ్య, కొలుగూరీ రాజు, బండారు సురేందర్, మాట్ల వెంకటస్వామి, తాళ్లపెల్లి మధుకర్, నక్క సునీల్, పార్నందుల సురేష్, వెంకటేశ్వర్లు, ఆశీర్వాదం, ఐలయ్య, భీంరెడ్డి, సంజీవ్, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# వానమ్మ నువ్వు రావమ్మా

రైతన్న పంట సిరులకు సిద్ధమంటున్న..దొమ్మడిపెల్లి చెరువ

ఎంఎల్ఏ ప్రత్యేక చొరవతో మరమ్మతు పనులు

పాలనకు యంత్రికుడు సేవకు సోపతిగాడు

పూర్తి కావచ్చిన చెరువు కట్ట పనులు..ఎంఎల్ఏ కు ప్రజల హర్షిత రేఖలు

కాల్వల పనులు సాగుకు అందిస్తాం ఐబి డిఈ,కాంట్రాక్టర్






**ప్రజాపక్షం/చిట్యాల:** నియోజకవర్గంలోని పేరుగాంచిన ప్రాధాన్యత గల చెరువుల్లో భూపాలపల్లి మండలం ఎస్ఎం కొత్తపల్లి, చిట్యాల మండలంలోని గోపాలపురం శివారుల లో గల దొమ్మడి పల్లి చెరువు ఒకటని ఈ చెరువు దాదాపు చుట్టూ 10 గ్రామాల ప్రజలకు పట్టెడు అన్నం పెట్టే చెరువు అని ఈ దొ మ్మడిపల్లి చెరువులో నిండా నీళ్లు ఉంటే పేదోళ్ళ గుమ్ములల్లో వడ్లు ఉన్నట్టేనని గత పెద్దలు చెప్పుకునేవారని కొందరు తెలిపారు. గత సంవత్సరం జూలై మాసంలో భారీ వర్షాల కారణంగ వరద ఉధృతమైన తాకిడికి దో మ్మడిపల్లి చెరువు కట్ట మూడు ముక్కలు కావడం రైతులకు పోలాలలో ఇసుక దిబ్బలు గా మారి తీవ్ర నష్టం జరిగి పొట్ట మీద కొట్టిన పని అయింది. గత ప్రభుత్వ పాలకులు నిర్లక్ష్యంతో పట్టించుకోకపోవడంతో రోజులు గడిచి రైతులు రెండు పంటలు కోల్పోయారు. అంతలోనే అసెంబ్లీ ఎన్నికలు రావడంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా రాష్ట్రంలో ఏర్పడడంతో మన భూపాలపల్లి నియోజకవర్గలో ఎంఎల్ఏ గా గండ్ర సత్తన్న కావడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఉన్న సాహనిత్యంతో నియోజకవర్గంలోని 124 చెరువులు గండ్లు పడి తెగగా 90 శాతం చెరువులకు ఎంఎల్ఏ జీఎస్ఆర్ ప్రత్యేక చొరవతో చెరువులకు మరమత్తులు చేయించడంలో చాకచక్యంగా వ్యవహరించాడు అందులో భాగంగానే దొమ్మడిపెల్లి చెరువు మరమ్మత్తుల కోసం ఎంతో కృషిచేసి 2 కోట్ల 60 లక్షలకు పైగా నిధులు మంజూరు చేయించి రైతులకు ఇచ్చిన మాట తూచ తప్పకుండా పంట కాలానికి చెరువు మరమ్మత్తు పనులు సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లతో ఎప్పటికప్పుడు పాలన దిక్సూచికి యంత్రికుడిగా సేవకు సోపతిగాడిగా వారితో ఫోన్ ద్వారా మాట్లాడుతూ పూర్తి స్థాయిలో చివరి దశగా అడుగులు కదిపాడు పూర్తి కావచ్చిన చెరువు కట్ట పనులను చూసి వారు ఈ పంటకైన పనులు పూర్తి అయితాయో కావో అని అసంతృప్తితో ఉన్నామని, ఇప్పుడు ఈ చెరువు కట్టను సూచేసరికి పూర్వ వైభవాన్ని సంతరించుకున్నట్టుగా ఉందని సెల్ఫీలు దిగుతూ సంతోషంగా ఉందని ప్రజలు ఎంఎల్ఏ కు హర్షిత రేఖలు వెలువెత్తు తున్నారు.

చెరువమ్మ... మాయా జలాలు వచ్చి మరుమగ్గాల పని చేసి పోయాయి నేను రైతులకు దూరమై సంవత్సర కాలం అవుతుంది ఇక నేను రైతులకు దూరంగా ఉండలేను వానమ్మ నువ్వు ఒక్కసారి రావమ్మ.. రైతన్న పంట సిరులకు సిద్ధంగా ఉన్ననంటున్న దొమ్మడిపల్లి చెరువమ్మ రైతులకు సాగుకు సిద్దం కమ్మని సూచిక చేస్తుంది.

**కొత్తగా నిధులు మంజూరు కావాలి కాంట్రాక్టర్ దేవేందర్ రావు**{ఈ చెరువుకు పంట పొలాలకు నీరు అందించేందుకు నాలుగు తూములతో కూడిన కాలువలు ఉంటాయి ఒకటి గణేష్ తూము 2 నక్కల తూము మూడు మైసమ్మ తూము నాలుగు మత్తడి తూము ఈ నాలుగు తూములలో మూడు తూములు సాగులోకి వస్తాయని ఒక్క మైసమ్మ తూము తో నీరు పారే పంట పొలాలు మాత్రం సాగులోకి రావు అని అదనంగా నిధులు మంజూరు అయితేనే ఈ కాలువ సాగులోకి వస్తుందని కాంట్రాక్టర్ తెలిపారు.

**కట్టకు కొత్తగా పోసిన మట్టి ఆగదు రైతులు**

తెగిన కట్టను కొత్తగా మట్టితో నిర్మించగా చెరువు లోపలి పక్కన రాయి పేర్చారు సరే కానీ బయటపక్క కొత్తగా మట్టి పోశారు కాబట్టి వర్షానికి మట్టి కొట్టుకుపోయి మళ్లీ చెరువుకు ప్రమాదం పొంచి ఉన్నట్టేనని దానికి ప్రత్యన్యమంగా రౌతుతో కట్టడమా,సిమెంట్తో వాళ్ నిర్మిం చడమా ఏదో ఒకటి చేయాలి.మత్తడి దగ్గర కట్ట ఎ క్కేటప్పుడు కొత్త మట్టి పోయడంతో చినుకు పడగానే బు రదగా మారి ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉ న్నాయని దానిని 20 మీటర్ల పొడవు కాంక్రీట్ వేయాలని సూచించారు. చెరువులో కూడా కట్ట నిర్మాణం కోసం తీ సిన మొరం మట్టి గుంతలు చాలా లోతుగా ఉన్నాయని వాటిని కూడా సమానంగా నేర్పాలని వారు అధికారులను కోరారు.



**చెరువు కట్టపై ప్రమాదకరమైన ప్రయాణం:**

చెరువు కట్టపై గణేష్ తూము పక్కన ఉన్న మూలమలుపు వద్ద భారీ వర్షాలతో వరద కారణంగా రోడ్డుకు ప్రక్కన ఉన్న మొరం కొట్టుకుపోయి ప్రమాదకరంగ మారిందని ఆ మూలమలుపు వద్ద ఇరుగ్గా రోడ్డు ఉండడం వలన చాలాసార్లు ప్రమాదాలు జరిగాయని ఇప్పుడు కూడా ఎన్నో ప్రమాదాలకు దారితీస్తుందని రోడ్డుకు చెరువు వైపున వెడల్పు కోసం మొరం నింపి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలని ప్రయాణికులు, నిత్యం అటు నుండి పోయే గౌడన్నలు మరి మరి విన్నవించుకున్నారు.

**పంట సాగుకు నీరు అందిస్తాం ఐబి డిఈ ప్రసాద్**

ఇరిగేషన్ అధికారి ప్రసాద్ మాట్లాడుతూ దొమ్మడి పల్లి చెరువుకు నాలుగు తూముల నుండి పంట పొలాలకు నీరు అందిస్తామని తూముల నుండి పంట పొలాలకు నీరు పోయే విధంగా ప్రయత్నం చేస్తున్నామని గతంలో మంజూరైన నిధులు సరిపోకపోవడంతో అదనంగా మళ్ళీ కొత్తగా నిధులు మంజూరు అయ్యేవిధంగా స్థానిక ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు తో మాట్లాడామని త్వరలోనే నిధులు మంజూరు అయ్యే దిశగా ప్రయత్నం చేస్తున్నామని చెరువు కట్టకు ఇరువైపుల కానీ, కట్టపైన కానీ పనులలో ఎలాంటి అవకతవకలు జరిగిన సరి చూస్తామని రైతులు ఎవరు దిగులు చెందవద్దని తెలిపారు.

# పెండింగ్ ధరణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

అధికారులు సమయపాలన పాటించాలి

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ఆర్డీవో కార్యాలయం ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/నర్సాపూర్:**పెండింగ్ లొ ఉన్న ధరణి దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ, పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యల పై మండలాల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో దరఖాస్తుల క్షేత్రస్థాయి విచారణ, రికార్డుల పరిశీలన పూర్తవుతున్న నేపథ్యంలో సంబంధిత దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ చేస్తూ డిస్పోస్ చేయాలని అన్నారు. ఆర్ఎస్ఆర్ లిమిట్, మిస్సింగ్ సర్వే నెంబర్లు, సక్సెషన్, మ్యూటేషన్, మొదలగు వివిధ సమస్యల పరిష్కారానికి అనుసరించాల్సిన పద్ధతుల పై అధికారులకు పలు సూచనలు చేశారు. పలు రికార్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, తహసిల్దారులు, సుమలాకర్.సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పేకాట రాయుళ్లపై పోలీస్ పంజా

నలుగురు నిందితులు అరెస్ట్

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** పేకాట రాయుళ్ల స్థావరాలపై మనోహరాబాద్ పోలీసులు పంజా విసిరారు. పేకాట ఆడుతున్న నలుగురు నిందితులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జీడిపల్లి గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి అక్రమంగా పేకాట ఆడుతున్నారని పక్కా సమాచారం మేరకు పోలీసులు రైడ్ చేశారు. ఈ రైడ్ లో పేకాట ఆడుతున్న నలుగురిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని వారి నుంచి సుమారు 22 వేల 460 రూపాయలు, మూడు సెల్ ఫోన్లు, పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడుతున్న నలుగురు నింధితులను పోలీసులు అదుపులోకి తీసుకొని ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై సుభాష్ గౌడ్ మాట్లాడుతూ, మనోహరాబాద్ మండలంలో పేకాటకు సంబంధించి,ఇతర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటి వారికైనా సరే చట్టరీత్య కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పట్టాలు లేకున్నా డబుల్ బెడ్రూమ్‌ల కబ్జా

(మొదటి పేజీ తరువాయి)

తీసుకుపోవడం జరిగింది. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చొరవ తీసుకొని ఎలాంటి పట్టా లేకుండా అక్రమంగా కబ్జాలో ఉన్న వారిని ఖాళీ చేయించాలి. నిర్మాణ దశలో ఉన్నటువంటి ఇండ్లను పూర్తిగా నిర్మాణం చేసి అర్హులైన నిరుపేదలను గుర్తించి వారికి కేటాయించాలి.

**డబుల్ బెడ్రూంలు కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు శ్రీనివాస్ ఎమ్మార్వో మెదక్**

డబుల్ బెడ్రూం ఇండ్లను కబ్జా చేసిన వారిపై, ప్రోత్సహించిన వారిపై క్రిమినల్ కేసులు పెడతాం. డబుల్ బెడ్రూం ఇండ్లు మొదటి విడుతలో లబ్ధిదారులకు కేటాయించడం జరిగింది. రెండవ విడత లబ్ధిదారుల ఎంపిక ఇంకా జరగలేదు.ఇండ్లు కేటాయించక ముందు, అనుమతులు లేకుండా వాటిలో ఎవరు స్థిర నివాసం ఉన్నా ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. రెవెన్యూ, పంచాయతీ రాజ్, మున్సిపల్ అధికారుల సహాయ సహకారాల తో డబుల్ బెడ్రూం ఇండ్లలో పూర్తి స్థాయిలో విచారణ జరిపి అనర్హులు ఎవ్వరైనా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటాం.